# నవభూమి హైదరాబాద్

21 మార్చి ,2025 శుక్రవారం|పేజిలు:8

www.epaper.navabhoomi.in




### కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో

# చేసిందేమీ లేదు

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- బడ్జెట్‌లో హైదరాబాద్‌ను విస్మరించడం శోచనీయం




**హైదరాబాద్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ కేటాయింపులలో ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని విస్మరించిన తీరుపై నగరంలోని తెలంగాణ భవన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు... చేసేది ఏమీ లేదు, కనీసం చేసేదానిపై స్పష్టత కూడా లేదు. తెలంగాణ బడ్జెట్ 2025 లో ఉపముఖ్యమంత్రి భట్టి గారి ప్రసంగం పూర్తిగా అవాస్తవాలతో కూడింది. 150 పేరాగ్రాఫ్లతో 72 పేజీలతో బడ్జెట్ ను మొక్కుబడిగా గత సంవత్సరం బడ్జెట్ ను మక్కీకి మక్కి దించుతూ బడ్జెట్ ప్రవేశపెట్టడం తప్పదు అనే రీతిలో బడ్జెట్ను ప్రవేశపెట్టారు గాని ప్రజా సంక్షమం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టు కనబడడం లేదు. ప్రభుత్వము ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా పాలనపై ఇంకా పట్టులేదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో, అభివృద్ధి ఫలాలు అందజేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సుమారు 11 బడ్జెట్లు ప్రవేశపెట్టిన పూర్తిగా అవాస్తవంగా ఇంత ఘోరమైన బడ్జెట్ ఏ బడ్జెట్ లేదు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా మళ్ళీ ఆ బడ్జెట్ అంకెలనే ప్రవేశపెట్టి అంకెల గారడిలో చిత్తశుద్ధి కనిపించింది కానీ, ప్రజలకు చేయాల్సిన దానిలో ఎటువంటి స్పష్టత లేదు. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ వనరులలో సింహ భాగంగా సుమారు 60 శాతం రాబడి హైదరాబాదు నుంచి వస్తుంది. గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాము కనుకే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థాయిలో అభివృద్ధి చెందింది. సుమారు అరవై శాతం రాబడి తెచ్చిపెట్టే హైదరాబాదు నగరాన్ని బడ్జెట్లో పూర్తిగా విస్మరించింది ఈ ప్రభుత్వం.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నగరానికి నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, పెద్దలు కేసీఆర్ గారి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో ఎటువంటి పురోగతి లేదు. మెట్రో రైల్ - 2,3 ఫేస్ లో గతంలో కేటాయించిన నిధులనే విడుదల చేయలేదు. దీంతో ఓల్డ్ సిటీ మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మెట్రో నిర్మాణంలో ప్రభుత్వానికి నిర్దిష్ట కాల పరిమితి లేదు. ప్రజా అవసరాలకు రాయదుర్గం - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రోను కొనసాగించాలని చెప్పినా, ఆందోళన చేసినా... ఉన్న నగరాన్ని విస్మరించి ఊహాలనగర అభివృద్ధిపై రాష్ట్రం నుంచి ఎటువంటి నిధులు కేటాయించకుండా కేవలం కేంద్ర నిధులపై ఆధారపడడం చూస్తుంటే మెట్రో పనులు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కనబడట్లేదు.

నార్త్ హైదరాబాద్ మెట్రో అభివృద్ధి పనుల్లో ఎటువంటి ముందడుగు లేదు. ఫోర్త్ సిటీలో స్పోర్ట్స్ సిటీ, స్కిల్ ఇండియా పేరుతో ప్రభుత్వం చేస్తున్న హైరానాకు గ్రేటర్ హైదరాబాద్ వాసులు గందరగోళానికి గురవుతున్నారు. ఫోర్త్ సిటీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఇన్సైడ్ ట్రేడింగ్, భూదందా చేస్తున్నారు. బడ్జెట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి కెసిఆర్ ప్రభుత్వం నిరుత్సాహపరిచిందని అవాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి బట్టి గారు, కేవలం గ్రేటర్ హైదరాబాద్ లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్ళను నిర్మించి ఇప్పటికే 70 వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించిన విషయం తెలుసుకొని మాట్లాడాలి.

గత బడ్జెట్లో నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తామని చెప్పి 22,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అరచి పెట్టిన దాఖలాలు లేవు.

ఇక గ్రేటర్ హైదరాబాదులో మౌలిక వసతులు, శాంతిభద్రతల నిర్వహణ లో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుంది. గ్రేటర్ హైదరాబాదులో దాదాపు 40 శాతం వీధిలైట్లు వెలగడం లేదు. వీధిలైట్ల నిర్వహణ కూడా ప్రభుత్వానికి చేతనవడంలేదు. మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలకై నగరంలో 10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ వాటి నిర్వహణ లేక రోజురోజుకు నగరంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. పోలీస్ శాఖ నుంచి ఎన్ని వినతులు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోక సీసీ కెమెరాల నిర్వహణ కూడా లేకుండా పోయింది. తద్వారా నగరంలో రోజురోజుకి క్రైమ్ రేట్ పెరుగుతూ ఉంది. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదనే కోపంతోనే హైదరాబాద్ ప్రజలపై పగబట్టి తన అక్కసును వెళ్లబుచ్చుతుంది. హైదరాబాద్ నగరంలో 31 ఫ్లైఓవర్ ల పనులు, 17 అండర్ పాస్ ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటు. కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదు. తెలంగాణకు గుండెకాయ అయినా హైదరాబాద్ నుంచి ఒక్క శాసనసభ్యుడు, ఒక ఎమ్మెల్సీ కూడా మంత్రి పదవికి అర్హుడు కాడా. ఒక్క మంత్రి పదవి ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే హైదరాబాద్ నగరం సేవారంగంలో ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకోవడం విడ్డూరం. గత మా బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 - 23 సంవత్సరానికి గాను 2,41,275 కోట్ల ఐటీ ఎగమతలను సాధించిందంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, నాటి మంత్రి కేటీఆర్ ప్రణాళికలతోనే సాధ్యమైంది. బడ్జెట్ ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పూడికతీత పనులు చేపట్టినట్టు చెప్పిన అబద్ధాలు చూస్తుంటే గత పాలకులు ఏనాడు మౌలిక వసతుల నిర్వహణలో భాగంగా పూడికతీత పనులు చేయలేదా...? చేయకుండానే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందా...?

అబద్దాలను చెప్పుకుంటూ చివరకు మోరీలను కూడా సాఫ్ చేశామని చెప్పుకొనే దిగజారే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుంది. వీరి మాటల్లో భావదారిద్రం తప్పా హైదరాబాద్ నగరాభివృద్ధిపై ఇటువంటి ప్రణాళికలు కనిపించడం లేదు.

ప్రభుత్వం చేసింది లేక, చేసేది లేక, చేయబోయే దానిపై స్పష్టత లేదు.

ధనార్జన ధ్యేయంగా కార్యాచరణ కనపడుతుంది తప్పా ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వ ఆసక్తి కనబడట్లేదు.

హెచ్ ఆర్ డి సి ఎల్, ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి పనులపై బడ్జెట్లో అసలు దాని ప్రస్తావనే లేదు. పోనీ ప్రభుత్వానికి హెచ్ ఆర్ డి సి ఎల్, ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి పనులపై నగరానికి చెందిన శాసనసభ్యులుగా మేము చెబుదామంటే వినే పరిస్థితిలో లేరు.రెండు మూడు రోజుల్లో జరిగే బడ్జెట్ సమావేశాల్లో హైదరాబాదు నగరంపై ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తాం, ప్రభుత్వాన్ని నిలదీస్తాం. అప్పటికి ప్రభుత్వం చలించకుంటే ఆందోళన, ధర్నాలు ఉధృతం చేస్తామ్

# బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్లకు ఝలక్

- సినీ నటులు, యాంకర్లు, యూట్యూబర్‌లపై కేసు
- దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మితో సహా 25 మందిపై పోలీసుల కొరడా
- నిషేధిత యాప్స్‌లో నటించిన సెలబ్రిటీలపై ప్రజాగ్రహం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చ్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్, యాప్ లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలకు పోలీసులు ఝలక్ ఇచ్చారు. హీరోలు, యాంకర్లు, యూట్యూబర్లతో సహా మొత్తం 25 మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. నిషేధించబడిన బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ కోసం సెలబ్రిటీలు నటించడం వల్ల అని నిజమని నమ్మి వేలాది మంది లక్షలాది రూపాయలు మోసపోయి తమ జీవితాలను నాశనం చేసుకున్నారని మియాపూర్ ప్రాంతానికి చెందిన ప్రమోద్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీసులు నటులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, యాంకర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు అయిన అనన్య నాగళ్ళ, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిని సౌందరాజన్, వాసంతి కృష్ణ, శోభ శెట్టి, అమృత చౌదరి, నాయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, భయ్యా సన్ని యాదవ్, శ్యామల, టేస్టీ తేజ, రీతు చౌదరి, బండారు శేషాయని సుప్రితలపై భారత న్యాయ సంహిత చట్టం (బిఎన్ఎస్) సెక్షన్లు 318(4) 112 రెడ్ విత్ 49, టీఎస్జీఏ 3, 3(ఎ),4, ఐటిఎ 66-డి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెలబ్రిటీలు తమ బాధ్యతను మరిచి డబ్బు కోసం నిషేధిత బెట్టింగ్, గేమింగ్, లోన్ యాప్స్ లలో నటించి సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఘోర రోడ్డుప్రమాదాలు

**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, మార్చి 20:** తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ (గురువారం) రోడ్డు ప్రమాదాలు పలువురి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. వివిధ జిల్లాల్లో జరిగిన వాహన ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కొలపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును డీసీఎం వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. 11 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు బాధితులను హుటాహుటిన జోగిపేట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, క్షతగాత్రులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన వారిగా తెలుస్తోంది. వీరంతా మహారాష్ట్రలోని పండరిపూర్, తుల్జాపూర్ ఆలయాలను దర్శంచుకుని బస్సులో తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు కామారెడ్డి జిల్లాలోనూ ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. గాంధారిలో అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులపైకి కారు దూసుకెళ్లింది. పోలీసులు రోడ్డుపక్కన నిలబడి ఉండగా.. వేగంగా దూసుకొచ్చిన కారు ఇద్దరు కానిస్టేబుళ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో కానిస్టేబుల్ రవి కుమార్(40) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. సుభాశ్ అనే మరో కానిస్టేబుల్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోనూ తీవ్ర విషాదం నెలకొంది. రాజక్కపేట శివారులో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడింది.

# ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, మార్చి 20, (నవభూమి ప్రతినిధి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ 61వ జన్మదినం సందర్భంగా గురువారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మహిళా కార్యకర్తలు తదితరులతో కలిసి వడ్డేపల్లి రాజేశ్వరరావు కేక్ కట్ చేసి రాజేందర్ కిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈటల రాజేందర్ నివాసానికి పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి తరలివెళ్ళి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ నియోజకవర్గం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళా మోర్చ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, మార్చి 20, (నవభూమి ప్రతినిధి) :** మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గురువారం శామీర్ పేట లో ఆయన నివాసంలో నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆయనను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, సురేంద్రనాథ్, సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** గాజులరామం ఉషోదయ కాలనీ ఫేస్ వన్ వెంకటేశ్వర స్వామి గుడి వెనుక భాగంలోసిసి రోడ్డు పనులన పర్యవేక్షిస్తున్న గాజులరామారం విలేజ్ చౌరస్తాలో రోడ్డు ఎక్స్టెన్షన్ చేసిన సందర్భంగా వేస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న గాజులరామారం కార్పోరేటర్ రావుల శేషగిరితో పాటు కాలనీవాసులు ఉన్నారు

# గోకుల్ ఫ్లాట్స్ నుండి బస్సు సర్వీసులు

■ ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 20:** మాదాపూర్ డివిజన్ పరిధిలో గల గోకుల్ ఫ్లాట్స్ కాలనీకి నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధ్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చాలా కాలంగా గోకుల్ ఫ్లాట్స్ కాలనీవాసులు కోరుతున్న విధంగా గురువారం ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించడంతో చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గోకుల్ ఫ్లాట్స్ నుండి సికింద్రాబాద్ వరకు ఒక బస్సు సర్వీస్, మెహిదీపట్నం వరకు మరో బస్సు సర్వీస్ నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీను, సాంబశివరావు, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

■ ఎస్సీ, బీసీ బిల్లుల ఆమోదం చారిత్రాత్మకం

■ బడ్జెట్‌లో గ్రేటర్‌కు రూ.3.10 కోట్లు నిధులు

■ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 20:** ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం, బీసీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం, గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించిన సందర్భంగా గురువారం టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశానుసారం గురువారం సంబరాలు జరుపుకున్నారు. హాఫీజ్ పేట్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీలకు నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జగదీశ్వర్ గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్, నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, పూజారి, కనకమామిడి నరేందర్ గౌడ్, సుదర్శన్, సత్తార్ హుస్సేన్, లక్ష్మణ్, కనకారెడ్డి, రవి, జంగయ్య, బాజి, జోసెఫ్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ రాష్ట్ర వ్యాప్త పర్యటన



**హైదరాబాద్: నవభూమి ప్రతినిధి, మార్చి 20:** మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ( కేటీఆర్ గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో పర్యటించనున్నారు. ప్రజా సమస్యలతో పాటు.. క్యాడర్‌లో జోష్ నింపటమే లక్ష్యంగా జిల్లాల పర్యటనకు కేటీఆర్ శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు వెళ్లనున్నారు. సూర్యపేట జిల్లా కేంద్రంలో 10 వేల మంది బీఆర్ఎస్ కార్యకర్తల తో కేటీఆర్ సమావేశం నిర్వహిస్తారు. అలాగే ఈనెల 23న కరీంనగర్ లో ముఖ్యకార్యకర్తలతో ఆయన సమావేశం అవుతారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత అన్ని జిల్లాలకు కేటీఆర్ వెళ్లనున్నారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సంబరాలకు కేటీఆర్ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేయనున్నారు. సిల్వర్‌జూబ్లీ సంబురాలకు బీఆర్ఎస్ పార్టీ సమాయత్తమవుతోంది.వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఓ ప్రణాళికతో ముందుకు వెళుతోంది. ఈ వేడుకలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నారు. జిల్లా కేంద్రాల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కార్యకర్తలతో, 23న కరీంనగర్ జిల్లా నాయకులతో సమావేశం కానున్నారు. ఇప్పటికే పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణభవన్‌లో సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించను నట్టు పార్టీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

**మళ్లీ ఉజ్వల భవిష్యత్తు..**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం కేటీఆర్ అన్ని జిల్లాల్లో పర్యటించనున్నారు. 14 ఏళ్ల ఉద్యమం ప్రస్థానం, పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో తెలంగాణ సమాజంతో బీఆర్ఎస్ పార్టీ పెనువేసుకున్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సమావేశాల సందర్భంగా కేటీఆర్ మరోసారి గుర్తుచేయనున్నారు. ఎన్ని రకాల ఒడిదుడుకులు ఎదురైనా గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకుని నిలబడ్డ పార్టీ శ్రేణులకు రానున్న రోజుల్లో మళ్లీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కేటీఆర్ భరోసా ఇవ్వనున్నారు.

# ఎంపి ఈటల రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కృష్ణారెడ్డి విద్యార్థులకు కిట్స్ అందజేత





**కుత్బుల్లాపూర్ -మార్చి20: (నవభూమి ప్రతినిధి)** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిజన్మదినం సందర్భంగా తనను కలవడానికి వచ్చే వాళ్ళు ఎవరు బొకేలు, శాలువాలు తెవొద్దు అని వారి పిలుపుమేరకు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విద్యార్థులకు ఉపయోగ పడే నోట్ బుక్స్ పెన్నుల కిట్ బహుమతిగా ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్యాదవ్,సీనియర్ నాయకులు ఏ శ్రీశైలం యాదవ్ డి ప్రభాకర్ రెడ్డి,డి సీతారారెడ్డి, అందెఅశోక్, మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎన్రోజా, యువమోర్చ అధ్యక్షులు యశ్వంత్పటేల్, గణేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి రచ్చ చక్రధర్ గాజగదీష్ వీరాచారి ఎస్ శ్రీనివాస్ గనరేష్ గౌడ్ సునీల్ పటేల్ బి సత్య మంజునాథ్ బిజెపి నాయకులు గౌరవనీయులు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు మీ గోనె మల్లారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు







మాజీ సిఎం కేసిఆర్‌ను కేటిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్ బిఆర్ఎస్ నాయకులు.

నవభూమి/ కుత్బుల్లాపూర్



బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి

# ఎంపి ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు: వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, మార్చి 20, (నవభూమి ప్రతినిధి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ 61వ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఈటెల రాజేందర్ నివాసానికి బయలుదేరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కూకట్ పల్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఒక్కొక్కరిగా ఈటెల రాజేందర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అభిమాన నాయకుడు అన్నా అంటే నేనున్నానని భరోసానిచ్చి బాంధవుడన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటానని అన్నారు.

ఈ రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తూ ఎన్నో ఉన్నత పదవులను పొందాలని ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర ఈటెల రాజేందర్ అన్నదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నియోజకవర్గంలోని వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు దోహదం

■ విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గా ప్రసాద్‌లు



**కూకట్‌పల్లి, మార్చి 20, (నవభూమి ప్రతినిధి) :** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు దోహద పడుతాయని విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గా ప్రసాద్ లు అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా, విద్యార్థులకు, ఉద్యోగులకు, తాగు నీటి కోసం ఇబ్బందులు కలగకుండా రెండు స్థలాల్లో చలివేంద్రాలు ఎర్పాటు చేశారు. జెఎన్టీ యు ప్రధాన ద్వారం దగ్గరలో ఒకటి, స్పందన బ్లాక్ వద్ద మరొక చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎండలు విపరీతంగా పెరిగినందువల్ల విద్యార్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో చాలా భవనాల్లో మంచినీటి సదుపాయం లేకపోవడం కారణంగా విద్యార్థులు ఉద్యోగులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని దృష్టిలో ఉంచుకొని మరియు విశ్వవిద్యాలయానికి వివిధ పనులకు వస్తున్న వారికి సైతం తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ఎంతో కొంత విద్యార్థులకు, ఉద్యోగులకు కలుగుతున్న ఇబ్బందులు తీరుతాయి అన్న ఆశాభావంతో విశ్వవిద్యాలయంలో రెండు స్థలాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయ అధికారులు సైతం గత కొద్ది సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని తాగునీటి ప్లాంటును రిపేర్ చేయించాలన్నారు. ప్రతి బిల్డింగ్ లో ప్రతి ఫ్లోర్లో తాగునీటి సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దుర్గాప్రసాద్, సాగర్ నాయక్, నితిన్ కుమార్, సంతోష్ కుమార్, భాను ప్రకాష్ నాయక్, హరినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

■ షిరిడి సాయి బాబా మందిర్‌లో హెల్పింగ్ సొసైటీ మల్లారెడ్డి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

■ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన






**కూకట్‌పల్లి, మార్చి 20, (నవభూమి ప్రతినిధి) :** ఆల్వీన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్ లో షిరిడి సాయి బాబా మందిర్ లో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సమాఖ్య అధ్యక్షురాలు కె. సరస్వతి, మల్లారెడ్డి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సుమారు రెండు వందల మంది ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో మధుమేహం, రక్త పోటు, గైనిక్, పిల్లలకు సంబంధించినవి పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా సీఓ ముస్తఫా మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమన్నారు. మంచి ఆహారం, కొంచం వ్యాయామం తో చక్కని ఆరోగ్యంతో ఉండవచ్చు అన్నారు. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ విద్య, వైద్యం కొరకు గత పన్నెండు సంవత్సరాలు గా పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి మెంబర్ నగేష్, యువ శక్తి మహిళా మండలి, ప్రెసిడెంట్ గణిత, వాసంతి, నాగమణి, మాధురి, ఉమా, విశాల్ యాదవ్, సాయి దుర్గ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం డాక్టర్లు, అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ - సూర్యనగర్ కాలనీవాసుల డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి కృషి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 20 :** మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి ప్రేమ్ ప్రేమ్ నగర్ కాలనీ సూర్య కాలనీ మరియు హరిజన బస్తి ప్రేమ్ నగర్ కాలనీ మురుగు నీరు వాటర్ స్టాగ్నేషన్ నిల్వ ఉండటం తో కాలనీలో దుర్గంధం దోమల బెడదతో ఇబ్బంది గురి అవుతున్నారని కాలనీవాసులు తెలియజేశారు. గురువారం రైల్వే అధికారులతో సంప్రదించి రైల్వే ట్రాక్ పక్కన మురుగునీరు తొలగించే ప్రయత్నం చేస్తున్నామని అధికారులు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో డిసి శ్రీనివాస్ రెడ్డి జలమండలి డిజిఎం సాంబయ్య డి ఈ రఘు విగ్నేష్ స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి వెంకటేష్ దేవేందర్ రాములు షేక్ గౌస్ ఇసాక్ అక్రమ్ షఫీ మహమూద్ శ్రీనివాస్, చోటా గౌస్ తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీ బస్ స్టేషన్ శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్‌లో ఆస్తులు పోతున్నవాళ్లు దరఖాస్తులు చేసుకోవాలి



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 20:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జూబ్లీ బస్ స్టేషన్ నుండి షామీర్పేట వరకు చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ లో ఇండ్లు భవనాలు స్థలాలు పోతున్నవారు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కోరారు . గురువారం అల్వాల్ లోని పాత ఐటిఐ గ్రౌండ్లో సిద్ధార్థ వినాయక విద్యా నికేతన్ కళాశాల అల్వాల్ గ్రామ సభ నిర్వహించారు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ మనోహర్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఎస్ డి సి శంకర్ ఎమ్మార్వో రాములు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్వామి హాజరైనారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం భూ సేకరణ పునరావాస మరియు పునర్ ఉపాధి కల్పన కొరకు అల్వాల్ లోతుకుంట వాసులతో గ్రామసభ నిర్వహించారు తమ తమ కోల్పోతున్న భూమి వివరాలు వారి ఫిర్యాదులు ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్వాసితులకు తగు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని భయపడే అవసరం లేదని తగు న్యాయం చేసే విధంగా అధికారులు తోడుంటారని వారు తెలియపరిచారు

## శామీర్‌పేటలో నకిలీ పత్తి విత్తనాల సరఫరా గుట్టురట్టు

- రూ.98.75 లక్షల విలువ చేసే 3750 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, మొబైల్ ఫోన్, గూడ్స్ వాహనం స్వాధీనం
- విలేకరుల సమావేశంలో సైబరాబాద్ మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి





**శామీర్‌పేట, మార్చి 20 (నవభూమి ప్రతినిధి) :** నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తున్న వ్యక్తిని, డీసీఎంను మేడ్చల్ ఎస్ఓటి, శామీర్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్లో సైబరాబాద్ మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బుధవారం శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి, మేడ్చల్ ఎస్ఓటి, శామీర్‌పేట పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నెంబర్ 7 వద్ద తూంకుంట వైపు వెళుతున్న డీసీఎం వాహనాన్ని బ్రిడ్జి కింద అడ్డగించి నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. మంచిర్యాలకు చెందిన సొల్లు సురేష్ నరేష్ తో కిరాయికి మాట్లాడుకొని కర్ణాటకలోని కుస్తగి వద్ద రామయ్య అనే వ్యక్తి నుండి నిషేధిత పత్తి విత్తనాలను డీసీఎం వాహనంలో లోడ్ చేసుకొని మంచిర్యాలకు తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 98.75 లక్షల విలువ చేసే 3750 కిలోల150 బస్తాల నకిలీ పత్తి విత్తనాలు, ఒక మొబైల్ ఫోన్, ఐచర్ గూడ్స్ వాహనం స్వాధీనం చేసుకొని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో మేడ్చల్ ఎస్ఓటి డిసిపి డి.శ్రీనివాస్, అడిషనల్ డిసిపి ఎ.విశ్వప్రసాద్, పేట్ బషీరాబాద్ ఏసిపి కె.రాములు, ఇన్స్పెక్టర్ ఆర్.శ్యాంసుందర్ రెడ్డి, శామీర్‌పేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. శ్రీనాథ్, డిఐ గంగాధర్, ఎస్సైలు కె.హారిక, పరశురాం, పోలీస్ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి సిహెచ్.రమేష్ పాల్గొన్నారు.

**నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు:మండల వ్యవసాయ అధికారి సిహెచ్.రమేష్**

నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్.రమేష్ రైతులకు సూచించారు. దేశంలో నిషేదితమైన బిజీ 3/హెచ్టీ పత్తి సాగు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం కలిగిస్తాయని, భూమి సారాన్ని దెబ్బతీస్తాయని, తద్వారా రైతులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్లు, ఏజెంట్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముడుతున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మౌలిక సదుపాయాలకు కృషి

- హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 20 :** నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరయిన 9.4 కోట్ల రూపాయల మంజూరు చేసిందని రాష్ట్ర మంత్రి హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ పొన్నం ప్రభాకర్ తెలిపారు . గురువారం కంటోన్మెంట్లో వివిధ అభివృద్ధి పనులలో భాగంగా వార్డు 7, ఆశ ఆఫీసర్స్ కాలనీ, గాంధీ నగర్ లో 1.15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన చేశారు. కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటడం, ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధి పై దృష్టి సారించిందని, కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ కి, ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎండాకాలంలో కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి సమస్యను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ 5.9 ఎంజిడి ఉన్న వాటర్ సప్లైని 6.9 కి పెంచినా సరైన స్టోరేజ్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ లేదని శ్రీ గణేష్ వివరించారు . డిఫెన్స్ సివిల్ ఏవియేషన్ భూములలో పేదలకు పట్టాలు ఇప్పించాలని, మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చడానికి, స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ తీసుకువెళ్లడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారం కోసం 5 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం చేపడుతున్ పనులను జూన్ లోగా పూర్తి చేస్తామని ఆ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ హామి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే , స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ బోర్డ్ జాయింట్ సిఇఓ పల్లవి, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ శ్రీమతి భానుక నర్మదా మల్లికార్జున్ , కంటోన్మెంట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీమతి సరిత తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# చెరువులను ఆక్రమిస్తే కఠినచర్య

■ గంగారం పెద్ద చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 20:** చందానగర్ డివిజన్ పరిధిలో గల గంగారం పెద్ద చెరువును కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ గురువారం సందర్శించారు. చెరువులో మట్టి నింపుతున్నారని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకెపూడి గాంధీ ఇచ్చిన సమాచారం మేరకు చెరువులో మట్టి నింపుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువులో మట్టి నింపుతున్న వారిపై ఇప్పటికే కేసులు పెట్టామని, హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటైన తర్వాత చెరువులలో మట్టి నింపిన వారిపై తామే నేరుగా కేసులు పెడతామని హెచ్చరించారు. గంగారం చెరువుకి సంబంధించి అన్ని శాఖల అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తమ భూమిగా పేర్కొంటున్నవారు అన్ని పత్రాలతో హైడ్రా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మట్టి డంపింగ్ కు అడ్డుకట్ట వేస్తామని ఆయన స్పష్టం చేశారు. గంగారం చెరువులో ఐదు ఎకరాలు కబ్జాకు గురైందని ఎమ్మెల్యే గాంధీ సమాచారం ఇచ్చారని తెలిపారు. చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గంగారం పెద్ద చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే గాంధీ కృషితో సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ కు సంబంధించిన సమస్యలు ఉంటే హైడ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొనాలని సూచించారు. ఇందులో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, చిలకమర్రి సందీప్ రెడ్డి, పలువు స్థానికులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 20 :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి షామీర్పేట్ లో వారి నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి తెలంగాణ ఉద్యమ నాయకుడిగా రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని మనసారా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమాం ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గుండు దయానంద్ 1969 ఉద్యమకారుల కన్వీనర్ కొండా స్వామి, శివ్ కుమార్ నేత మల్కాజ్గిరి కన్వీనర్ పుట్నాల కృష్ణ టఫ్ టీవీ భాస్కర్మ శ్రీధర్ పాల్గొన్నారు

## కిరాణా షాపులు,మటన్-చికెన్ షాపులపై హొటల్స్,రెస్టారెంట్లపై మున్సిపల్ ప్రత్యేక టీమ్ రైడ్

### రు.26 వేల ,500లను షాపులకు జరిమానా



**కుత్బుల్లాపూర్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ కమీషనర్ ఎన్. వేంకటేశ్వర్ నాయక్ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో బాగంగా కిరాణాషాపులు హొటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ (120 మైక్రోన్) కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడవద్దని వివరించినారు, అదేవిధంగా స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హొటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది, ఈరోజు మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికీ 26,500/- పెనాలిటి విధించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకోవాలి

**కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 అంచనా బడ్జెట్ మూడు లక్షల నాలుగు వేల కోట్లు పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకోక తప్పదని, 2014 సంవత్సరం మిగులు బడ్జెట్ తో ఉన్న మన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో కూర్చుపోయే పరిస్థితి గత పాలకులు తెచ్చారని, జీడిపితో పోల్చుకుంటే 25 శాతం అప్పులు ఉండాల్సి ఉన్న, గత ప్రభుత్వం హయంలో 37 శాతం ఎఫ్ ఆర్ బి ఎం పరిధిని దాటి ప్రాజెక్టుల అభివృద్ధి పేరుతో ఎనిమిది లక్షల కోట్లు అప్పులో రాష్ట్రము కూరుకుపోయే పరిస్థితి తీసుకొచ్చారని

## ఘనంగా ఈటల రాజేందర్ 61వ జన్మదిన శుభాకాంక్షలు

■ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం,మార్చి20, (నవభూమి న్యూస్)** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ 61వ జన్మదిన సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి ఈటెల రాజేందర్ నివాసానికి బయలుదేరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చినా అనంతరం కేక్ కట్ చేసి తినిపిస్తూ వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం నాగారం మున్సిపల్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరిగా ఈటెల రాజేందర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అభిమాన నాయకుడు అన్నా అంటే నేనున్నానని భరోసానిచ్చి బాంధవుడు, మన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నారు. అలాగే వారు ఈ రాష్ట్రానికి దేశానికి సేవ చేస్తూ ఎన్నో ఉన్నత పదవులను పొందాలని ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర మన ఈటెల రాజేందర్ అన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శీను, నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు నాగరాజు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, యువ నాయకుడు రాహుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్ చారి, రవీందర్ రెడ్డి, వామన్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

■ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్




**మేడ్చల్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** సమాజ మనుగడ లో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారు అని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకరు అన్నారు గురువారం కీసర మండల కేంద్రంలోని చీర్యాల గ్రామపంచాయతీ లో జరిగిన రైతు సంఘం మండల మహాసభ జరిగింది ఈ మహాసభ లో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు జంగయ్య అధ్యక్షత వహించారు ఈ మహాసభలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోటపల్లి శంకర్ మాట్లాడుతూ నేటి పాలకులు కార్పొరేటు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తుందని వ్యక్తం చేశారు 70% ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్న అప్పటికి రైతులువేసే ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులు మాత్రం రైతుల వ్యవసాయంపై పట్టింపు లేరన్నారు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేట్ ఐ దోచుకుంటున్నారని మండిపడ్డారు మేడ్చల్ జిల్లా రైతు సంఘంసంగం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు మాట్లాడుతూ పండించిన పంటలకు సరైన ధర రాక తెచ్చుకున్న అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతుల గోష లు ప్రభుత్వాలకు వినిపించ లేదని అన్నారు రైతుల భూములను కార్పోటు శక్తులకు కట్టబెట్టి విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం%శ్రీ% చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు చిన్నా సన్న కారు రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించ కుండ కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు డి జంగయ్య గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప సిపిఐ మండల కార్యదర్శి ఎన్ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు అనంతరం కీసర నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షురాలుగా కోల శోభ. ప్రధాన కార్యదర్శిగా కొంచిత్తారి ఉపాధ్యక్షులుగా.వెంకటేష్ యాదవ్ కోశాధికారిగాభరత్ సహాయ కార్యదర్శిగా ఏ అనిల్ కోలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు 9 మంది కమిటీ సభ్యుల ను ఎన్నుకోవడం జరిగింది తదనంతరం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిం

# ఉన్నత చదువులే జీవితానికి రక్ష

## మియాపూర్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 20:** చదువుకున్న వారికి గొప్ప భవిష్యత్తుతో పాటు సమాజంలో గౌరవ, మర్యాదలు దక్కుతాయని బీఆర్ఎస్ నాయకుడు రవీందర్ యాదవ్ అన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని విద్యార్థులకు సూచించారు. గురువారం మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులను బహూకరించారు. పరీక్షల సమయం కావడంతో ఎవరూ ఆందోళన చెందకుండా, నిబద్ధతతో చదవితే మంచి మార్కులను సాధించడం సులువు అని విద్యార్థులకు సూచించారు. చదువుకు కుల, మతాలతో సంబంధం లేదని, ఉన్నత స్థానాలలో నిలిచేందుకు ఉపయోగపడేది కేవలం చదువేనని తెలియజేశారు. చదువులలో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలన్నారు. చదువును బట్టి సమాజంలో గౌరవ, మర్యాదలు దక్కుతాయని, ఎంత ఎత్తుకు ఎదగాలన్నా చదువు ఒక్కటే మార్గమని రవీందర్ యాదవ్ అన్నారు

# ఏబిసి వర్గీకరణ చట్టబద్ధత కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

## మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ, ఉద్యమాల ముద్దుబిడ్డ మందకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పాలాభిషేకం చేశారు బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ , హక్కుల దండు వ్యవస్థాపక అధ్యక్షులు చింతల రాజలింగం బిజెహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు బి జె హెచ్ పి ఎస్ కోశాధికారి తూర్పాటి చిన్న కోటయ్య గ్రేటర్ హైదరాబాద్ హక్కుల పోరాట సమితి నాయకులు గగనం సాయి నారాయణ ,సిరిగిరి శివ, బైల్పాటి రాము, హక్కుల దండు నాయకులు కడమంచి ఎల్లేష్ కడమంచి మల్లేష్ చిత్తారి నరసింహ చిత్తారి శ్రీనివాస్ , విభూది రాములు , గడ్డం రవీంద్రర్, ఆశ్వ లక్ష్మయ్య, పాలేటి శంకర్ ,సదుల తిరుమలహరి తదితరులు పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది

# వాహనాలు సమకూర్చుటకు ప్రైవేటు ట్రావెల్స్ నుండి సీల్డ్ టెండర్‌లు ఆహ్వానం



**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 20:** జిల్లాలో గల వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ల్యాబ్ శాంపిల్ లను కలెక్ట్ చేస్తూ వాటిని తెలంగాణ డైగ్నోస్టిక్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రి ఖమ్మంనకు చేర్చుటకు (5) వాహనాలు సమకూర్చేందుకు ప్రైవేట్ ట్రావెల్స్ నుండి సీల్డ్ టెండర్ దరఖాస్తులను కోరుచున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనం నెలకు 2 వేల 500 కిలోమీటర్లు తిరగాలని, ఒక్కొక్క వాహనంనకు నెలకు 33 వేల రూపాయలు అద్దె చెల్లించ బడుతుందని, వాహనాల రిజిస్ట్రేషన్ (5) సంవత్సరాల లోపు ఉండాలని, ఎల్లో ప్లేట్ వెహికల్స్ మాత్రమే అనుమతించ బడతాయని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెన్సీ వారు ఈ అవకాశం ఉపయోగించుకొని తమ సీల్డ్ టెండర్ దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు మార్చి 29 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు

# పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యం

**పతంగి రాజు భూపాల్ గౌడ్**





**రాజేంద్రనగర్, నవభూమి మార్చి 20-** పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అని అయన అన్నారు. ఇటీవల నూతనంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కి పతంగి రాజు భూపాల్ గౌడ్‌కి స్వాగతం పలికి పూల మాలలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు పతంగి రాజు భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజులలో ఐదు నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీ జండా ఎగరేడం ఖాయమని అన్నారు. స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ భాగంగా ముందుకు సాగిస్తామని అన్నారు, రంగారెడ్డి జిల్లా సంబంధించిన ప్రాంతాలలో బిజెపి పార్టీని బలోపేతం చేసి ముందుకు కొనసాగుతామని అన్నారు గోల్కొండ కోటపై జండా ఎగరడం నా లక్ష్యమని పార్టీ నన్ను నమ్ముకొని జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, జిల్లా అధ్యక్షుడిగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోవడమే పార్టీ యొక్క గెలుపు దిశగా మార్చడమే లక్ష్యమన్నారు ప్రజలలో బిజెపి పార్టీ ఇప్పుడైనా గెలుపు పొంది ఉంది రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యకర్తలకు ముఖ్యంగా పార్టీ బల్లపోతానికి గల్లి నుంచి ఈరోజు జిల్లా వరకు పార్టీ గుర్తించింది కాబట్టి పార్టీ కోసం ముందడుగులో ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డికి విఠల్ రాజేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు

# శంషాబాద్‌లో ఈకేఎం కన్వెన్షన్‌లో భారీ అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్తో ప్రమాదం కాలి బూడిదైన సామాగ్రి
- సుమారు రూ.7 కోట్ల విలువ చేసె సామాగ్రి దగ్ధం
- కన్వెన్షన్‌కు ఎలాంటి ఫైర్ సేఫ్టీ పర్మిషన్ లేదు
- ఫైర్ డిపార్ట్మెంట్ అధికారి శ్రీనివాస్



రాజేంద్రనగర్ నవభూమి మార్చ్ 20- ఓ కన్వెన్షన్ లో చెలరేగిన మంటలతో



సుమారు ఏడు కోట్ల విలువ చేసే సామాగ్రి ఖాళీ బూడిదైన సంఘటన శంషాబాద్ లో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని గురువారం ఈకేఎం కన్వెన్షన్ లో పీకే ఏఎం కన్వెన్షన్ లో భారీగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది ఈ అగ్ని ప్రమాదానికి ముఖ్య కారణం కరెంటు పనులు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణమని తెలిపారు. ఫైర్ సిబ్బందికి వెంబడే సంప్రదించగా రాజేంద్రనగర్ సర్కిల్ డిపార్ట్మెంట్ వాళ్లు హుటా హుట్టిన కన్వెన్షన్ హాల్ చేరుకొని మంటలు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకున్నారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ డిపార్ట్మెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కన్వెన్షన్ హాల్ కు కన్స్ట్రక్షన్ పనులలో ఉండడం తో వెల్డింగ్ చేస్తుండగా చిన్నగా ఫైర్ ఆక్సిడెంట్ అయి మొత్తానికి కన్వెన్షన్ లో మంటలు చెల్లరేగాయి ఈ కన్వెన్షన్ హాల్ కు ఇప్పటివరకు ఎలాంటి ఫైర్ సేఫ్టీ పర్మిషన్ లేవని ఫైర్ డిపార్ట్మెంట్ శ్రీనివాసులు వెల్లడించారు, సుమారు దీన్ని ఏడు కోట్ల నష్టం జరిగిందని కన్వెన్షన్ యజమాని మహేష్ యాదవ్ అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు అని ఎందుకు పిలవరాదు.?

- కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ-ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి





**కూకట్‌పల్లి, మార్చి 20, (నవభూమి ప్రతినిధి) :** మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు అంటూ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా అంటూ విమర్శించారు. మూత బడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి, గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా ప్రశ్నించారు. అమాయక ప్రజలు నీవు చెప్పిన మోసపూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారన్నారు. మోసాలకు పాల్పడిన నిన్ను.. మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు అనకూడదని నిలేశారు. నీ మాటలు నమ్మి ఓట్లు వేసి నిన్ను భారీ మెజార్టీతో గెలిపించారని..ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా అని అడిగారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు, పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా... అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టుమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి... ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని చెప్పుకోవడం ప్రజల దురదృష్టకరం. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదని, కేవలం నీకు నీ అనుచరులకు మాత్రమే ఆ విషయాలు తెలుసనని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, గజానంద్, జెల్లా శివా, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ సర్కిల్ అంబేద్కర్ ప్రాంగణం ముందు బాణాసంచా పేల్చి మిఠాయిలు తిని సంబరాలు జరుపుకున్నారు అలాగే అమరవీరులకు పూలమాలలు వేసి వారి ప్రాణ త్యాగాలు వృధా కాలేవని కొనియాడారు సుదీర్ఘమైన 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో గౌరవ మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తన జీవితాన్ని ధారపోశారు ఈ ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని వారికి ఈ రిజర్వేషన్లు అంకితం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ జిల్లా మాదిగ మహిళా సమాఖ్య నడిమి దొడ్డి సలోమి సీనియర్ నాయకులు మట్టా నర్సింలు కె కురుమయ్య ముంగియ విజయ్ కుమార్ బి కురుమయ్య అరుణ వాణి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అర్హులైన లబ్ధిదారులకు గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన నలుగురు లబ్ధిదారులు వైష్ణవ దేవి 14.000, కిరణ్ లోయ 60.000, శ్రీదేవి 60.00, ఎలోన్ 36.000 లు చెక్కులను అందజేశారు కార్యక్రమం లో నాయకులు మేకల రాము యాదవ్ , బైరు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## పరీక్షా సామాగ్రిని అందజేసిన, పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 20:** ఖమ్మం నగర పరిధిలోని బల్లేపల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేసింది. గురువారం నాడు బల్లేపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు భాగం రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షా సామాగ్రి అందజేసారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు అందిస్తున్న అందిస్తున్న ఆర్థిక చేయూత మరువలేనిదని, ప్రతి ఒక్కరు ఆచరించాలని ప్రధానోపాధ్యాయులు రమేష్ కోరారు



## అంతర్ రాష్ట్ర నకిలీ పత్తి విత్తనాల

# రాకెట్‌ను ఛేదించిన ఎస్ఓటి పోలీసులు

- రు.98,75లక్షల విలువ చేసే 3750కిలోల బి-త్రి పత్తి విత్తనాలు-ఓ వాహనం- మొబైల్ ఫోన్ స్వాధీనం
- సైబరాబాద్ మేడ్చల్, శామీర్ పేట్ పోలీసులను అభినందించిన సైబరాబాద్ సిపీ

**మేడ్చల్ - (నవభూమి ప్రతినిధి)-** అంతర్-రాష్ట్ర నకిలీ పత్తి విత్తనాల రాకెట్ ను ఛేదించి 93.75 లక్షల విలువగల 3750 కిలోల పత్తి విత్తనాలతో పాటు 1 వాహనం 01 మొబైల్ ఫోన్, మొత్తం విలువ రూ. 98.75 లక్షలు స్వాధీనం చేసుకున్న సైబరాబాద్ మేడ్చల్ పోలీస 260/2025 . 318(4) , సెక్షన్ 15(1) ఇపిఏ చట్టం, శామీర్‌పేట పిఎస్ సీడ్స్ చట్టంలోని సెక్షన్ నిందితుల వివరాల. 1.సురిమిల్ల నరేష్ తండ్రి గంగయ్య, వయస్సు 25, . డ్రైవర్, జాపలాపూర్ గ్రామం, జన్నారం మండలం, మంచిరియల్ జిల్లా., టిజి వాహన యజమాని డ్రైవర్

2. రమణ ఏ రామయ్య, కుష్టగి, కర్ణాటక. పరారీలో ఉన్న సరఫరాదారు

.3. సొల్లు సురేష్,. మంచిర్యాల., టిజి పరారీలో ఉన్న రిసీవర్వవరాలు ఇలా ఉన్నాయి మంచిర్యాలకు చెందిన సొల్లు సురేష్ అనే వ్యక్తి, కర్ణాటకలోని కుష్టగిలో రమణ రామయ్య అనే వ్యక్తి నుంచి మంచిర్యాలకు నిషేధిత (బీజీ-పత్తి విత్తనాలను రవాణా చేసేందుకు అరెస్టయిన నరేష్ (డ్రైవర్)ని నియమించుకున్నాడు. రవాణా చేసిందుకు 50,000 రూపాయలు అద్దె ఇస్తానని సొల్లు సురేష్ హామీ ఇచ్చాడు. నరేష్ డబ్బు ఆశతో, తన డిసిఎం ఐషర్ వాహనం -19-ు%-3447 తీసుకొని కర్నాటకలోని కుష్టగికి వెళ్లాడు. అక్కడ రామయ్య ఏ రమణ అనే వ్యక్తి ఖాళీ వాహనంతో గుర్తు తెలియని ప్రదేశానికి వెళ్లి 150 బస్తాల (3750) నిషేధిత పత్తి విత్తనాలు లోడ్ చేసిన వాహనాన్ని తిరిగి ఇచ్చాడు. సోల్లు సురేష్, సూరిమిల్ల నరేష్ (డ్రైవర్)తో కలిసి ఈ పత్తి విత్తనాలను మంచిర్యాల జిల్లాకు తరలించాలని ప్లాన్ చేశారు. 19.03.2025 సాయంత్రం మంచిర్యాలకు తరలిస్తుండగా శామీర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం 7 నుంచి



తూముకుంట గ్రామానికి వెళ్లే రోడ్డులో వాహనం తో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని నిషేధిత పత్తి విత్తనాలు, మొబైల్ ఫోన్, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.స్వాధీనం వాటి వివరాలు

1. నకిలీ పత్తి విత్తనం - 3750 కిలోలు (150 సంచులు)2. ఐషర్ వెహికల్ నం. %ూ 19 ు 3447

3. మొబైల్ ఫోన్‌లు - 01.పై అరెస్టులు మేడ్చల్ ఎన్. కోటి రెడ్డి ఐపిఎస్, శ్రీనివాస్, డిసిపిఎస్ఓటి.మే డ్చల్, శ. విశ్వ ప్రసాద్, అడిషనల్ డిసిపి అడిషనల్ డిసిసి మేడ్చల్, కె. రాములు, ఏసీపీ పేట్ బషీరాబాద్, ఆర్. శ్యామ్ సుందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ఓటి మేడ్చల్ బృందం, శ్రీనాథ్, శామీర్‌పేట సిబ్బంది, ఆద్వర్యంలో జరిగాయి.సైబరాబాద్ ఎస్ఓటి మేడ్చల్ టీం శామీర్ పేట పోలీసుల కృషి వల్ల 4,166 ఎకరాలలో పేద రైతులు నకిలీ విత్తనాలను సాగు చేయకుండా కాపాడిందసైబరాబాద్ ఎస్ఓటి.మేడ్చల్ టీమ్ శామీర్ పేట పోలీస్ సిబ్బంది కృషిని సీపీ సైబరాబాద్ అభినందించారు

## యువత కేరింతలు మధ్య మల్లారెడ్డి

# విశ్వవిద్యాపీఠ్ 'ఏకత్వ 2025 వార్షికోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ నిన్న సాయంత్రం 129 - సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులనుఎంతగానఅలరించాయి.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌తో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్మంత్రిసత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.









## ఎంపీ ఈటల పుట్టినరోజు సందర్భంగా బిజెపి నేతల ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి బిజెపి నాయకులు గురువారం ఓల్డ్ మల్కాజిగిరిలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మల్కాజిగిరి చౌరస్తా లో బిజెపి నాయకుడు మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు సోమా శ్రీనివాస్, సునీల్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయిబాబా, కిరణ్,నందు యాదవ్, వేణు గోపాల్ యాదవ్,మురళి గౌడ్, ఆవుల వినోద్ యాదవ్, ఉడుత నవీన్, అభిషేక్ పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల నెరవేరిన కల





**రాజేంద్రనగర్ నవభూమి, మార్చి 20-** మండలంలోని అమిదుల్లా నగర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోన్ కిస్మత్పూర్ లో నిర్మాణం పూర్తయి లబ్ధిదారుల కేటాయింపు జరిగిన నేటికీ వారికి ఇండ్లకు సంబంధించిన పట్టాలు జారీ చేయకపోవడంతో వారు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి వారి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి అమిదుల్లా నగర్లోని 20 మందికి, కిస్మాతపూర్ లోని 49 మందికి లబ్ధిదారులకు పట్టాలు, వారి ఇంటి తాళాలు జారీ చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఎమ్మెల్యే గారి పుణ్యమా అని మాకు సొంత ఇంటి లోకి ప్రవేశిస్తున్నామని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డిఓ వెంకటరెడ్డి గారు, శంషాబాద్ గండిపేట్ మండలాల తాసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు యూత్ సంఘం అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి

**రామగిరి మార్చి 20 నవభూమి:** రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గురువారం జరిగిన మున్నూరు కాపు సంఘం నూతన బాడినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షునిగా ఆకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జాపత్రి శేఖర్, ఉపాధ్యక్షులుగా రేండ్ల రమేష్, కోశాధికారిగా రేండ్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

### ■ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్

**కుత్బుల్లాపూర్ -మార్చి20:(నవభూమి ప్రతినిధి)-** సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "దావత్ - ఇ - ఇఫ్తార్" కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.... ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు










# ఎంపి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

### ■ రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన లాస్య ఇన్ఫోటెక్ అధినేత ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్







**కుత్బుల్లాపూర్ - మార్చి 20:(, నవభూమి ప్రతినిధి)** రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి సి కృష్ణయాదవ్, రామిడి వెంకట్ రెడ్డి తెలంగాణ ఉద్యమనేత మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్నివర్గాల ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం సభ్యుడు శ్రీ ఈటెల రాజేందర్ జన్మదినోత్సంసదర్భంగా ఈరోజు బిజెపి నాయకులు శ్రీ రామిడి వెంకటరెడ్డి మరియు శ్రీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మెగా రక్తదాన శిబిరాన్నీ కొంపల్లిలోని ప్రముఖ విద్యాసంస్థ లాస్య ఇన్ఫోటెక్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు శ్రీ సి కృష్ణయాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో లాస్య ఇన్ఫోటెక్ విద్యార్థులు మహిళలు, యువకులు మరియు బిజెపి పార్టీ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈసందర్భంగా లాస్య ఇన్ఫోటెక్ చైర్మన్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ చేపట్టిన ఈ రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథులుగా వచ్చిన మాజీ మంత్రి సి కృష్ణయాదవ్ మరియు శ్రీ రామిడి వెంకటరెడ్డి అభినందించి రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

# కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌పై విచారణ జరపాలి

**కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం సబ్ రిజిస్టార్ వ్యవహారశైలి ఏ మాత్రం బాగాలేదని, అహంభావిగా ప్రవర్తిస్తూ ఆర్టీఐ దరఖాస్తు దారులకు ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదనీ, సబ్ రిజిస్ట్రార్ ప్రవర్తనపై తగిన చర్యలు తీసుకోవాలని గురువారం కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు కు తెలంగాణ వినియోగ దారుల, సమాచార హక్కుల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార హక్కు చట్టం కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ జూలూరి రఘుమా చారి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంతమంది డాక్యుమెంట్ రైటర్ లను మీడియేటర్లుగా పెట్టుకుని అక్రమ సంపాదనకు అవినీతికి పాల్పడుతున్నరనే ఆరోపణలు వున్నాయని, విచారణ జరిపించాలని కోరారు.

